No N44
M. 3816

103050

To Let

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ [illegible] స్వభాను మార్గశిర బ. ౧౫ [illegible] సోమవారము ● సంచిక ౬౪

ఆకాశ సమస్యా ధరల నిర్ణయం [illegible] మాడర్న్ [illegible] సుల్తానుబజారు హైదరాబాదు.

చిట్టిగాంగుపై జపాను విమానాల దాడి

సయాంపై మిత్రమండలి విమానాల దాడి

యుద్ధం ఇంకా ఎన్నాళ్ళు

[illegible]

యుద్ధగతి

[illegible]

ఇండియా

[illegible]

బర్మా

[illegible]

సయాం

[illegible]

చైనా

[illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

ఇటలీ

[illegible]

రష్యా

[illegible]

బ్రిటనుపై జర్మను విమానాల దాడులు

[illegible]

జర్మనీపై బ్రిటిషు, అమెరికనుల విమానాల దాడులు

[illegible]

జపానులో సన్నాహాలు

[illegible]

జపానుకు పోర్చుగీసు ప్రతినిధి యొక్క హెచ్చరిక

[illegible]

బొలీవియాలో తిరుగుబాటు

[illegible]

సింధుమంత్రి వర్గానికి ఇండియా ప్రభుత్వముతో ఘర్షణ

[illegible]

ప్రకటన

అడ్వకేట్ వికాలత్ టి గిరిధరా [illegible] బి.ఏ., ఎల్.ఎల్.బి., వకీలు హైకోర్టు [illegible] సుల్తానుబజారు, హైదరాబాదు-దక్కన్.

[illegible] నగర్ జిల్లా, [illegible] సాలంచంద్ [illegible] గారు, [illegible] గ్రామ వాస్తవ్యుడగు [illegible] వల్లు రంగయ్యగారికి చెందిన [illegible] నెం. 72 గల [illegible] కొనుట [illegible] గూడ చెల్లించియున్నారు. ఎవరికేగాని [illegible] అప్పుడు ఎవ్వరి [illegible] వకీలు హైకోర్టు

నేటి ఉత్తమ నాటికలు

నాటికల ఎంథాలజీ తెనుగులో ఇదే మొదటిది [illegible]
సంపాదకులు:- శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, ఎం. ఏ. గారు
[illegible]

ఎ. షు. వ. నిజాం రైల్వే

నోటీసు

ఈ రైల్వే యొక్క పాకెట్ టైంటేబుల్ 1944
జనవరి — మార్చి వాటతో ప్రస్తుతము వెలువడదు

చీఫ్ కమర్షియల్ మేనేజరు

వైట్ షాప్ వద్ద జోరుగా జరుగుచున్నది

గొప్ప క్రిస్మస్ అమ్మకము

లాభకరముగా కొనుటకు యిదే మంచిసమయము అన్ని రకములలో పతిశతం 12½ తక్కువ

స్వెటర్లు	సిల్కులు	కాటన్
[illegible]	చీరలు	కోటింగులు
సెర్జిలు	క్రేపులు	షర్టింగులు
సూటింగులు	[illegible]	[illegible]
షర్టింగులు	సాటిన్	చీరలు
ఓవర్ కోటింగులు	డ్రెస్ బట్టలు	డ్రెస్ బట్టలు
మొదలగునవి	మొదలగునవి	మొదలగునవి

టేబుల్ కవర్లు, కర్టనులు, దుప్పట్లు, దుప్పట్లు

ఇండియన్ ఖాకీ డ్రిల్ రు 1-2-0 గజము
ప్రింటెడ్ చీటిలు రు 0-8-0 గజమునుండి పైని

ఇటువంటి కొన్ని ధరలు మరల రానేరవు
కనుక త్వరగా వచ్చి ఖరీదు చేయండి.

కేవల్‌రామ్స్

ది వైట్ షాప్
కింగ్స్ వే
సికింద్రాబాదు-దక్కను

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర మార్గశిర బ॥ ౧౧ సోమవారము

సమిష్టి వ్యవసాయం

సమిష్టివ్యవసాయమంటే భూములను అందరున్నూ కలిసి సేద్యము చేసి దానిఫలితమును చేసిన వారంతా సమానముగా అనుభవించుట, ఈపద్ధతిని రష్యావారు కనిపెట్టినారు. మన దేశములో మన రోగాలన్నింటికిన్నీ రష్యా మందు పనికివస్తుందని వాదించే మిత్రవర్గము వారు చాలామంది బయలుదేరినారు. వారికితోడు ఇప్పుడు హైదరాబాదులో సదర్ అంజుమన్ ఇత్తెహాదెబాహామీ అను కో ఆపరేటివ సంఘమువారున్నూ సమిష్టివ్యవసాయం మొదలైనవి రష్యా పద్ధతిని హైదరాబాదు రాష్ట్రములో ప్రవేశపెట్టవలెనని ఇటీవలనే తమ సాంవత్సరిక సభలో నిర్ణయించుకొన్నారు. యుద్ధకాలాన్ని ఆధారము చేసుకొని దేశములో అనేకఆర్డినెన్సులు ఇంచుమించు దినానికొకటి చొప్పున ఏర్పడుచున్నవికదా. ఈ సమిష్టి వ్యవసాయాన్నికూడా ఒక ఆర్డినెన్సుద్వారా ప్రవేశపెట్టితే బాగుంటుందని వారు తలచినారోయేమో!

పై సహకార సంఘమువారు సభ చేసి సమిష్టివ్యవసాయము హైదరాబాదు రాష్ట్రములో ప్రవేశపెట్టవలెనని నిర్ణయముచేసి యించుమించు అర్ధదినాలయ్యెను. ఆసభలో రజిష్ట్రార్ సాహెబ్ అనేవారు ఒక సారవంతమైన వాక్యమును సెలవిచ్చిరి.

"హైదరాబాదు ప్రభుత్వముయొక్క భూమాల్యాబాయుశాఖలో సమిష్టివ్యవసాయమును ప్రవేశపెట్టునట్టి స్కీము ఒకటి సిద్ధమై యున్నది.

అని పై మాల్వీగారు సెలవిచ్చినట్లుగా ఉర్దూపత్రికలలో ప్రకటిత మయ్యెను. ఆవాక్యము అబద్ధమని పైమాల్వీసాహెబుగారు కాని ప్రభుత్వముకాని ఇంతవరకు ప్రకటించి యుండలేదు. పైగా ఆసభలోని సహకారోద్యమాధికారు లెవ్వరున్నూ దాని యథార్థ్యమును ప్రశ్నించియుండలేదు కావున పై దానిలో నేదోసత్యమున్నట్లు శంకింపవలసి వచ్చుచున్నది. అందుచేత దీనిలోని సాధక బాధకములను కొంచెము విచారింతము.

హైదరాబాదులో జాగీర్లు, మక్తాలు, ఇనాములు, కొల్లబుగాకలవు. అవి సమిష్టి వ్యవసాయమునకు ప్రబల ప్రతిరోధకములు. అంతేకాదు రాష్ట్రమంతటను వ్యవసాయ యోగ్యమగు భూమియంతయు పట్టాపై రైతులకిచ్చియున్నారు. కావున పట్టాభూములన్ని యుతూ ఈరష్యాపద్ధతికి ప్రతికూలములైనవి గానున్నవి. సమిష్టివ్యవసాయానికి రష్యావలె మన దేశ వాతావరణము మొదలు పూర్తిగా మారవలెను. రష్యా పద్ధతి చాలా బాగున్నదని అంటున్నారు. ఆపద్ధతి ఒకవ్యవసాయానికి మాత్రమే ప్రత్యేకించుటకు వీలులేదు. గ్రహించితే పద్ధతులన్నీ తీసుకోవలెను. లేకపోతే ఒకవ్యవసాయకులమీద మాత్రమువిరుగబడుటలో న్యాయము లేదు. అర్థమున్నదంటే అందు దురర్థమేకలదని అనవలసివచ్చును. రష్యాలో ధనికవర్గాన్ని నామరూపాలు [illegible]గించినారు. మిల్లులు, గనులు, పరిశ్రమాలయాలు మున్నగునవి పూర్తిగా ధనిక వర్గానికి చెందినవి. అవన్నీ ఇచ్చటకూడా మొదలుజప్తీ కావలెను. సమిష్టిమిల్లులు పరిశ్రమాలయాలుండినచో పుంజీదారులు, కూలీలు అనేవర్గాలుండనేరవు. అందరూ సమానులైపోతారు. అటుతర్వాత రష్యావలె ఉద్యోగపద్ధతిని ఏర్పాటు చేయవలెను. రష్యా నియంతయగు స్టాలిన్ గారికి నెలకు ౩౦౦ రూబుళ్లు అనగా ౯౦౦ హాలీరూపాయల జీతమిచ్చుచున్నారు. మన హిందూస్థానమంత ఆరంతలు పెద్దగానున్న రష్యా ప్రధానమంత్రికే ౩౦౦ రూ. నెల జీతమిస్తే మన హైదరాబాదు యొక్క హిజ్ ఎక్సలెన్సీ ప్రధానామాత్య శేఖరుల కెంత జీతమియ్యవలసి యుండును. పోనీతుదకు అంతేజీతమైన యియ్యవచ్చునుకదా అప్పుడు మన మౌల్వీరజయుద్దీన్ సాహెబుగారి కెంత యియ్యవచ్చునో సహకారసంఘమువారే నిర్ణయించవచ్చును. ఈవిధముగా మన అధికారుల జీతాలన్నీ ౩౦౦ కు లోగా తగ్గించివేయవలెను.

ఇట్లుచేసినతర్వాత వ్యవసాయము సమిష్టిగా ఏర్పాటుచేయవలసియుండును. ఆవిధముగా చేయుటకు ముందు మన రాష్ట్రములో జాగీర్లు అన్నీ జప్తీ కావలెను. తర్వాత మక్తాలు, ఇనాములు, ఖాల్సా కావలెను. తర్వాత పట్టాలన్నీ రద్దు! అటుతర్వాత అందరున్నూ కాడి వెంట వెళ్ళవలెను!! ఈ ప్రకారముగా చేసినచో బాగానేయుండగలదు. ఇట్టి పద్ధతులన్నీ అవలంబించుటకు సహకారసంఘమువారు సిద్ధముగా నున్నారో లేదో తెలియదు. ఒక వ్యవసాయమునకు మాత్రము సిద్ధపడినట్టివారు తీర్మానము చేసిరికదా, ఆ తీర్మానాభిప్రాయాన్ని వారు స్పష్టముచేయవలసియుండును. వారు కేవలము పట్టాదారులపై దాడివెడలుతారా? లేక జాగీరు, సెర్ఫ్, సంస్థాన్, ఇనాం, మక్తా, మున్నగు రకాల భూవసతులపైనను దాడి వెడలనున్నారా? కేవలం దుర్బలులైన పట్టాదారులతో మొదలుపెట్టి చూస్తామని అంటారా! అదీ బాగానే ఉన్నది. ఎందుకనగా రైతులకు ఇకముందు పటేలు పట్వారీల బాధలుండవు. గిర్దావర్లతో సమాధానపడే ముచ్చటిప్పుడుండవు. తహసీల్దారు దౌడాలేయుండవు. ధాన్యభాగం సర్కారువారికి చెల్లించేదియుండదు. రైతుకుకూడా లైసెన్సు తీసుకునే అవసరముండదు. రైతులకు ధాన్యం బండ్లతో ఊరువిడిచినప్పటినుండి తిరిగి యింటికి వాపసువచ్చేవరకు కలిగే గండాలు అన్నీ తొలగిపోవును. టోలు గేటులేదు. ఆగినందుకు సుంకములేదు. సరిహద్దువద్ద కపోడుగిరిలేదు. మార్కెటువద్ద మార్కెటుపన్ను లేదు. వ్యాపారాలవద్ద దళాలీ, ధర్మాదాయం, మంటితరుగు, పూరకంవ్యత్యాసం, హమాలీ కూలి వగైరా నిలువుదోపిడీలు లేవు. ఎంత ఆనందముగా ఉంటుందనుకొన్నారు! కానీయండి! శుభస్య శీఘ్రం!!

బావుల క్రింది భూమిపన్నుల మాఫీ

కరీవమ్ముల తగ్గింపు విచారణ సందర్భములో ౧౩౫౩ ఫసలీ వరుకూ [illegible] బావుల క్రింద శిస్తులో రు ౧౧కి ౦—౧౦—౭ ల మాఫీ ఇవ్వబడుచుండెను. మాఫీవ్యవహారము జరుగుచున్నది. శిస్తులు పరిశీలించుటచే యీసంవత్సరము [illegible] బావుల క్రింద శిస్తు యీక్రింది విధముగా [illegible] ౧౩౫౩ ఫసలీ [illegible] ద్వారా ఆజ్ఞలు ఇవ్వబడినవి.

౧. ఖాల్సాలో రు ౧౧కి ౦—౧౦—౭

౨. [illegible] అనగా [illegible] మాఫీ, జాగీరు, మక్తా మొదలగునవి అన్నిటిలో,

అ. సర్కారీ హిస్సా [illegible] అంతకు [illegible] రు ౧౧కి ౦—౧౦—౭

ఇ. సర్కారీ హిస్సా [illegible] రొండణాలు ౧౧కి మూడణాలు.

[illegible] ఆజ్ఞలు పంపబడినవి. [illegible] ఆజ్ఞలు పంపబడినవి. యిప్పటివలె అక్కడకూడ రు ౧౧కి మూడణాలు మాఫీ మున్నది దొరకగలదు.

కాంగ్రెసు నాయకుల విడుదలను హిందువులు కోరుట

పాట్నా, డిసెంబరు [illegible]

పాట్నాజిల్లా హిందూమహాసభ సమావేశము నిన్నరాత్రి అక్కడ చాల ప్రొద్దుపోయినతర్వాత ముగిసినది. అది రెండురోజులు జరిగినది. రాజా మహేశ్వరదయాల్ సేట్ గారధ్యక్షతవహించిరి. సభవారు ఆమోదించిన తీర్మానాలలో నొకదాని [illegible] గాంధీమహాత్ముడు మున్నగు కాంగ్రెసు నాయకులను వదలండి, అని కోరబడినది. [illegible] బ్రిటిషుప్రభుత్వమువారి [illegible] బ్రిటిషుప్రభుత్వము అధికారమును వదలిపెట్టునట్లు చేయుటకై అమృతసరులో [illegible] సమావేశమందు ఆచరణకు తగిన ఒక క్రియాస్థితిని సూచించవలసినదని అఖిలభారత హిందూమహాసభనుగురించి సూచన చేయబడినది.

మహారాజా కిషన్ ప్రసాదు కుమారుని చావు

మహారాజా సర్ కిషన్ ప్రసాదుగారి కుమారుడును [illegible] నిజాంగారిచే [illegible] బొంబాయి తాజ్ మహల్ హోటలులో [illegible] నాడురాత్రి మరణించెను. [illegible] హైదరాబాదుకు తెచ్చిరి [illegible] ఖాజా ప్రసాదు గారు కొన్నిదినాలక్రిందట [illegible] "లూటా యింత్ర" [illegible] "ఖాదర్ [illegible]" [illegible] ఈ వివరములు ఇప్పుడింతకంటె యెక్కువగా వ్యక్తముకాలేదు.

ఆంధ్రమహాసభ స్థాయిసంఘము ప్రకటన [3]

అధికలాభములను, మితిమీరి సరకుల నిలువచేయుటను నిరోధించు నియమాలు

౧౩౫౨ ఫసలీ [illegible] ప్రభుత్వము వారి [illegible] అధికలాభములను మరియు అధిక నిలువచేయుపద్ధతులను నిరోధించుటకై ఈ క్రింది నియమాలు చేయబడినవి. [illegible] నుండి ఈ నియమాలు రాష్ట్రమంతటను అమలులోనికి రాగలవు.

అ. [illegible] "ప్రతిబంధిత సరకు" (౫)గా [illegible]

ఆ. [illegible] "వర్తకుడు" "ఖాజరు" గా ఎంచబడును.

ఇ. [illegible]

ఈ. [illegible]

౩. అ. ఒకవర్తకుడు [illegible] ఎంతసరకును ఉంచుకోవచ్చునో, [illegible] ప్రకటించవచ్చును.

[illegible]

౪, (అ) పైనియమము ప్రకారము నిర్ణయింపబడిన పరిమితికంటె ఎక్కువసరుకు వర్తకుడు ఉంచుకోకూడదు.

ఆ. నిర్ణయింపబడిన పరిమితికంటె ఎక్కువ పదార్థము వర్తకుడు [illegible] అమ్మకూడదు.

ఇ. నిర్ణయింపబడిన ధరలకంటె అధికధరలకు అమ్మకూడదు.

౫. ఏదేని సరుకునిమయమున ఎక్కువ ఎక్కువ ఎంత పరిమితి ఉంచుకోవచ్చునో ప్రకటించబడ [illegible]

అ. [illegible]

ఆ. [illegible]

౬. [illegible]

౭. [illegible]

[illegible]

(ఇంకా వున్నది)

పాకిస్థాన్ ఉపద్రవకారి

హీనస్థితి కులము వారికి హెచ్చరిక

నాగపూరు, డిసంబరు ౧౯

అఖిలభారతదేశ హీనస్థితి కులముల సంఘము యొక్క కార్యనిర్వాహక సమితి సమావేశమునకు అధ్యక్షతవహించిన అసెంబ్లీసభ్యుడైన డాక్టరు మాణిక్యచంద్ (అగా)గారు పాకిస్థానును గురించి చాల తీక్షణమైన ఆక్షేపణలను తెలిపిరి.

"పాకిస్థాన్ అనునది చాల ఉపద్రవకరమైన ప్రయత్నము. అది భారతదేశమునకును, భారతీయులకును ఉపద్రవకరము. ఈ ఉపద్రవకరమైన పద్ధతికి హీనస్థితికులములని ప్రభుత్వముచే గణించబడినవారలు ఏవిధముగనైనను ప్రోత్సాహమిచ్చుట నాకిష్టము లేదు. ఈకులములవారలు ఈదేశము యొక్క ఆద్యనివాసులు, అట్టివారలు తమమాతృభూమిని సజీవముగ నున్నప్పుడే కోత కోయుటకంటె అవమానకరమైనది మరొకటి ఉండబోదు" అని వారు హెచ్చరించిరి.

మరియు వారు ఈకులముల వారలను హిందువుల నుండి విడదీయు యత్నము కూడ తమకు వ్యతిరేకమనుచు, "మనము వేరొక కులముగానుండుట కిష్టపడము. మనము కేవలాచార రూఢ విశ్వాసదాసులగు హిందువులతో ప్రాణములుపోవువరకు పోరాడుట కిష్టపడుదుముకాని భారతదేశ విచ్ఛేదమునకు సమ్మతించజాలము" అనిరి.

గాంధి మహాత్మునికి చియాంగ్ కెషేక్ గారి విజ్ఞప్తి

కాంగ్రెసు నాయకులు తమ రాజకీయ వివాదములను పరిష్కరించుకొని జపానుపై చేయుచున్న యుద్ధమందు తమ అనుచరుల సహాయ్యబలమును సమకూర్పవలెనను ఒక విజ్ఞప్తిని మార్షల్ చియాంగ్ కెషేక్ గారు ఇటీవల ఛుంగ్‌కింగ్ నగరమునకు పోయియుండిన ఒక భారతీయుని ద్వారా పంపించినట్లు లండను నగరపు "డెయిలీమెయిల్" పత్రిక యొక్క డిసంబరు ౧౩వ తేదినాటి సంచికలో ఒక వార్త ప్రకటితమైనది. చియాంగ్ కెషేక్ గారు జపానీయులపై పెద్ద యుద్ధచర్యలను జరుపుటకు భారతదేశము మూలస్థానమైనచో దేశములోని చిక్కులవల్ల సేనలకు చిక్కులు కలుగరావని అభిప్రాయము గలిగియున్నారు. ఇవే కారణముచే పెద్ద యుద్ధచర్యలను జరిపించేలోగా క్షామమును తొలగించవలెనను అభిప్రాయముకూడ కలిగియున్నారు.

అమెరికాలో సమ్మె

అమెరికాలో రైల్వేలపనివారల సంఘములు అయిదు. ఆ రైల్వేలపనివారలు జీతముల హెచ్చింపును సాధించుకొనుటకై డిసంబరు ౩౦వ తేదినుండి సమ్మెకట్ట నిశ్చయించిరని డిశంబరు ౧౫వ తేదిన ప్రకటించినారు. ౩౦వ తేదిన ఉదయం ౬గంటలకు పనివారలలో నాలుగవవంతుమంది సమ్మెకట్టెదరట. తక్కిన వారలు వరుసగా తరువాత రోజులలో సమ్మెలో చేరెదరట.

ఆ రైల్వే సంఘముల సభ్యులలో వేయింట తొంబదిమంది తక్కనసమ్మె గట్టుటకు నిశ్చయించిరట.

ఇపుడు ఈ అయిదు రైల్వేపనివారల సంఘముల కును మధ్యవర్తి సంఘమువారు రైల్వే అధికారులలో ఈజీతముల వివాద విషయమున రాజీకుదుర్చుటకు యత్నించుచున్నారు.

అమెరికాలో బొగ్గుగనుల పనివారలకును, ఆ జమానులకును పనివారల జీతములను గురించి ఒడంబడిక త్వరగా కుదరనిచో మరొక సమ్మె తప్పదని అమెరికా సంయుక్త రాజ్యప్రభుత్వపు దేశీయాంగశాఖ కార్యదర్శిగారు డిసంబరు ౧౬వ తేదిన చెప్పినారు.

ప్రపంచపు పెట్రోలు, కెరొసీనులను తీయుటకు అమెరికాధనికుల ఆలోచనలు

ప్రపంచములో అన్ని దేశములలోను ఉండే పెట్రోలు గ్యాసునూనెగనులను త్రవ్వించి నూనెను బయటికి తీయు పరిశ్రమలకు యుద్ధానంతరము అమెరికనుల ధనము పెట్టుబడి పెట్టుటకై అంతర్జాతీయ తైలసంఘమును దానిని ఏర్పాటుచేయవలెనని అమెరికా సంయుక్తరాజ్యపు పెట్రోలియంపరిపాలనాధికారి చేసియుక్తమైన ఉపసంఘము వారు సూచించినారు.

డిపెనూ మునిసిపాలిటి అధ్యక్షుడుగ ఎన్నుకొనబడెను

ఇండ్యామునిసిపాలిటి అధ్యక్షుని ఎన్నిక క్రొత్త శాసనము ప్రకారము డిసంబరు ౧౫వ తేదిన జరుగగా నాగపూరు సెంట్రల్ జెయిలులో డిటెనూగనున్న భగవంతరావు మాడ్లోయిగారు అధ్యక్షునుగ ఎన్నుకొనబడిరి. వీరికి ౧౮౭౩ ఓట్లును, వీరి ప్రతిస్పర్ధికి ౧౪౦౧ ఓట్లును వచ్చినవి. ఇదివరలో అమ్రోతి మునిసిపాలిటికికూడ ఇట్లే డిటెనూగనుండిన వీరభద్రరావుగారు అధ్యక్షునుగ ఎన్నుకొనబడియుండిరి.

బ్రెజిల్‌లో జర్మనులకు తోడ్పడు రహస్యచర్యలు

దక్షిణ అమెరికాలోని బ్రెజిల్ రాజ్యమందు రహస్యముగనుండి జర్మనులకు సహాయపడుచున్న గూఢచారుల ముఠా నొకదానిని ఆ రాజ్యపు పోలీసులు చెదరగొట్టినారు. ఆ గూఢచారులు అమెరికావారి సేనలకు సంబంధించిన విషయములను జర్మనులకు తెలియజేయుచుండిరట.

రష్యాతో మైత్రికై పోలాండు ఆదుర్దా

రష్యాకు పోలాండుతో గల మైత్రికి విఘాతము కలిగియున్న సంగతి ఇదివరలో తెలిపినదే. ఇపుడు పర్షియాలో చర్చిల్, రూజ్వెల్టు, స్టాలినుగారలు కలిసి చేసిన ప్రకటనను చూచియు, రష్యావారు జెకోస్లొవాకియాతో కుదుర్చుకొనిన సంధిని చూచియు, ఇపుడు లండనులోనున్న పోలాండు ప్రభుత్వము వారు మళ్లీ రష్యాతో పూర్వమున్న మైత్రిని తీర్చుకొనుటకు ఇపుడు ప్రయత్నించవచ్చునేమోయని బ్రిటిషు ప్రభుత్వాలో ఆలోచన చేయుచున్నారు.

భారతదేశ పరిశ్రమల అభివృద్ధి

ప్రభుత్వమువారి అభయప్రదానమున్ననేగాని జరుగదు

సర్ యం. విశ్వేశ్వరయ్యగారి వివరణ

బొంబాయినగరమందు డిసంబరు ౧౯వ తేదినాడు "అఖిలభారతదేశపు పారిశ్రామికోత్పత్తిదారుల సంఘము" యొక్క కేంద్రసమితివారి త్రైమాసిక సమావేశమందు అధ్యక్షత వహించిన సర్ యం. విశ్వేశ్వరయ్యగారిట్లు చెప్పిరి:—

"ఏ రాష్ట్రముగాని పరిశ్రమలయందు అభివృద్ధి చెందినదనుటకు పరియగునిదర్శనము ఆ రాష్ట్రమందు పెద్దపరిశ్రమల అభివృద్ధియే, కాని భారతదేశమందు పెద్దపరిశ్రమలకు ఇంతవరకు ప్రత్యేకముగ నిరుత్సాహమే కలిగించబడినది. యుద్ధసమయమున ప్రత్యేకముగ కావలెనని వాటిని ఈదేశము నుండి దూరముగానుంచినట్లు కనిపించుచున్నది. ఇందువల్ల ఈ దేశము పరిశ్రమలలో ఎక్కువ వెనుకబడినది. యుద్ధపరిస్థితుల వల్ల సాధారణముగా జనులకు కలుగగల అనుభవము, జ్ఞానము ఇప్పుడు లభించకపోయినవి. ఈ నష్టమును పూర్తి చేయుట సాధ్యముకాదు.

ఇక్కడి పరిశ్రమలభివృద్ధికి మొట్టమొదటి ముఖ్యావసరము ఏమనగా, ఈ దేశములో పరిశ్రమలను, వ్యాపారములను, దేశాభివృద్ధికి తగిన ఉత్తమ మార్గమున నిర్వాహకముగ వృద్ధి చేసికొనవచ్చుననియు తాము అందుకు సహాయపడెదమేగాని అడ్డుపడమనియు ప్రభుత్వమువారు నమ్మకమునిచ్చినప్పుడు

కీ. శే. శ్రీమతి సీతమ్మ స్మారకనిధి

౧౯౪౩వ సంవత్సర విరాళములు

శ్రీయుతులు చీకోటి వీరన్న, అందుసన్న సికింద్రాబాదు వారిదీపావళి విరాళము రు ౧౧ చోటాలాల్ చతుర్భుజ్ రు ౫౦ చీకోటి వీరన్న అందుసన్నగారి విరాళము రు ౧౧౬, మాణిక్‌రంగ పాండుగుప్త రు ౫, రావుసాహిబు బూరుగుమహాదేవు రు ౨౦౦, కైలాసశేఖరయ్య రు ౨౦౧, దయారాం మహారాజమహ శ్రీ రావుసాహిబు పన్నాలాల్ గారిపరంగా రు ౫౦౦ యస్.బి.బెనిగల్ గారు ప్రతిసంవత్సరం గణపతిఉత్సవసందర్భమున యిచ్చు విరాళము బి. జి. రూ ౧౦, ఉప్పల గోరిశంకరు గుప్త, వారి జ్యేష్ఠపుత్ర వివాహసందర్భమున యిచ్చిన విరాళము. బి. జి. రూ ౩౧, దగడు వెంకయ్య గుప్తగారలు రు ౧౧౬. మొత్తము రు ౧౬౭౮ అ ౧౨ ప ౬. పాఠశాల బాలికలచే ప్రదర్శింపబడిన నాటకసందర్భమున వసూలయిన మొత్తం. రు ౯౦౬, మొత్తము నెలకి రు ౨౫౮౭ అ ౧౨ ప ౬.

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరములోనుండే దాతలవంటి ధనికులును, బలిచక్రవర్తులవంటి దానపరులునుండుటచే, సర్వజనోపయోగమగు యీ చిన్నపాఠశాల భవననిర్మాణమునకు కావలసినసుమారు ౧౧,౦౦౦ రూప్యములు దానపూర్వకముగ లభించునని యూహించుచున్నాను. పాఠశాల విస్తీర్ణ ఆవశ్యకతను పురజనులు గ్రహించి, భవననిర్మాణము త్వరలో కార్యరూపమును దాల్చుటకు తోడ్పడెదరని విశ్వసించుచున్నాను.

యస్. శ్యామరావు.
సికింద్రాబాదు

వాడండి

"సింప్లెక్సు"

వస్తువులు

"చార్ మినార్" బ్రాండు

GENUINE DOUBLE BOILED

SIMPLEX OIL MILLS CO. BOMBAY

LINSEED OIL

అన్నిచోట్ల అమ్మబడును—

జెన్యూన్ డి.బి. లిన్సీడ్ ఆయిల్, ఫర్నిచర్ పాలిష్, పెయింట్లు, వార్నిష్, ఫినైల్ టర్పెన్‌టైన్ మొదలగునవి.

సోల్ ఏజంట్లు—

నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్

61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

ఫోన్ నం. 1527

N B. Publicity]

బలహీనమైన బిడ్డలకు

డాంగ్స్

బాలామృతము

పుష్టియున్ను, బలమున్ను,

ఆరోగ్యమును నిచ్చును

TIMES HAVE CHANGED!

Time Keepers THEN

& NOW

కాలాలు మారినై!

అప్పటి, యిప్పటి కాలసూచికలు.

కాలాన్ని కొలిచేందుకు మొట్టమొదటకనుగొన్నది సూర్యయంత్రం. ఇది క్రీ.పూ. 800 ఏండ్ల క్రిందట, తరువాత కాలక్రమేణ ఒకటి తర్వాత ఒకటిగా యంత్రాలు యీపనికై ఉపయోగింపబడినవి. నేడో, చిరకాలఅనుభవాన్నిబట్టి అత్యుత్తమంగా తయారైన వెస్టెండ్ వాచీలు ఈపని నెరవేరుస్తున్నై.

నికెల్ సిల్వర్ కేసు ... రు. 62

ఎవర్ బ్రైట్ కేసు ... రు. 71

18 క్యారటు సాలిడ్ గోల్డు ... రు. 197

పర్యుల రవాణా సౌకర్యాలు సరిగా లేనందున ప్రకటింపబడే అన్నినమూనాలు దొరకక పోవచ్చును అయినా సాధ్యమైనంతవరకు సప్లయిచేస్తాము.

వెస్టెండ్ వాచ్ కంపెనీ

బొంబాయి ... కలకత్తా

18 క్యారట్ సాలిడ్ గోల్డు ... రు. 304

WEST END WATCH Co.

Bombay · Calcutta

ఉర్దూ తెలుగు స్వబోధిని

నిజాం రాష్ట్రములోని ప్రతి ఆంధ్రుడు ఉర్దూ రానిచో చాల కష్టపడవలసియున్నది. రాష్ట్రపు ప్రతి కార్యమును ఉర్దూలోనే జరుగుచుండును. ఉర్దూ ప్రతి ఆంధ్రుడు నేర్చుట అత్యవసరము.

ఇట్టిబాధ నివారణకై "ఉర్దూ తెనుగు స్వబోధిని" యను కొనియాడతగిన చక్కని పుస్తకము నూతనముగా ప్రచురింపబడెను.

పేజీలు 150 వెల 1-8-0

దొరుకువారు:—

శ్రీరామా బుక్ డిపో

మార్కెటువీధి, సికింద్రాబాదు

అది మిక్కిలి దళ్లగా లేదా!

అవును, అలసటను పోగొట్టుచున్నది!

ప్రతి దినము వినోలియా సబ్బును ఉపయోగించి సుఖమును అనుభవించువారిని అడగండి. వారు ఇది మిక్కిలి ఆశ్చర్యమును పొందునట్లు సుఖమిచ్చుననియు వేసవికాలమున ఒక వరమువంటిదనియు చెప్పెదరు. దానియొక్క తెల్లని నురుగు చల్లదనమును వికాసమును పొందచేయుచున్నది. దానియొక్క ప్రత్యేకమైన సువాసన ఉత్సాహము నిచ్చుచున్నది. అలసటచెందిన నరములకు శక్తి నిచ్చుచున్నది.

మరియు మిక్కిలి ఆనందము కలిగించుచున్నది!

వినోలియా

వైట్ రోజ్

VINOLIA WHITE ROSE SOAP

రఘునాథ్ మల్ బ్యాంకర్

ఆబిడ్ రోడు హైదరాబాదు- దక్కన్,

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు:—

జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు.

కలరా

ఉట్నూరు నారాయణపేటకు ఒక మైలుదూరమునున్నది. ఇచ్చట కలరా ఒక నెలనుండి తాండవమాడుచున్నది. సంచారక డాక్టరుగారు టీకాలు తీసి బావులలో మందుకలిపిరి కాని ఉపద్రవము యొక్క విజృంభణ, అప్పుడప్పటికి శ్రీ అవ్వల్ తాలూకదారు మరిదువ్వం తాలూకదారు, తహసీలుదారు సివిల్ సర్జనుగారికి ఒక నెల డాక్టర్ గారిని వూరియందు వుంచుటకై మొరపెట్టిరి. కాని యేమియు కాలేదు తర్వాత మారెమ్మను జనులు చేసి గ్రామము పొలిమేరవరకు వెళ్ళగొట్టిరి కాని తక్కువ కాలేదు. కుదకు ఆర్యసమాజమువారు ఔషధములు యిచ్చిరి. బావులలో ఔషధములు కలిపిరి వారిచేతి అతిశయము వల్లనో లేక మారెమ్మ దేవరను చేసినందుననో లేక దొరాడాక్టరుగారి మొదటిమందులు పని చేసినందుననో ఎట్లైతే నేమి మారి ఇప్పుడు శాంతించినది.

మధిర తాలూకా ఆంధ్రమహాసభ గ్రామకమిటీ యెన్నికలు ఖానాపురం

౧౬—౧౨—౪౩ తారీఖున శ్రీ ఆవిరినేని నాగభూషణంగారి అధ్యక్షతన ప్రాథమిక సభ్యులు సమావేశమై ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా యెన్నుకొనబడిరి.

శ్రీ ఆవిరినేని నాగభూషణంగారు, అధ్యక్షులు శ్రీ వేగుంట శేషగిరిరావుగారు కార్యదర్శి.

అల్లీనగరం ఎన్నికలు

శ్రీ సూర్యదేవ రఘుపతిరావుగారి అధ్యక్షతన శ్రీ సూర్యదేవ రఘుపతిరావుగారు అధ్యక్షులు వాశిరెడ్డి సత్యనారాయణగారు కార్యదర్శి.

మహాదేవపురము శ్రీ వాశిరెడ్డి వెంకటకృష్ణగారి అధ్యక్షతన శ్రీ వాశిరెడ్డి లక్ష్మీపతిగారు అధ్యక్షులు కాళమారి సీతారామయ్యగారు కార్యదర్శి.

హరిజన సేవక సంఘము

మలేరియా విపరీతంగా వున్నది.

౨౦—౧౨—౪౩

ఖమ్మంమెట్టు ఎర్రగుంట నిజాంపేట హరిజనవాడలలో ౧౫౦మందికి పైగా మలేరియా జ్వరముచే బాధపడు చున్నారు వీరుచాలబీదవారు. హాస్పిటలు పైలుకు పైదూరములో నున్నది మందులు తెచ్చుకొను అవకాశము లేకుండా యింట్లోవున్న వారందరూ జబ్బులోపడి యున్నారు సేవక సంఘమువారి ప్రార్థనాలించి మిత్ర దవాఖానా డాక్టరు శ్రీ కొత్తా వెంకట నారాయణగారు వాడలకు విచ్చేసి, రోగులపరీక్షించి, మందులు యిస్తూవున్నారు స్థానిక శాఖాధికారి శ్యానిటరీ యినస్పెక్టరుగారు కూడావచ్చి వీధిస్థితిగతులను విచారించి పోవుచున్నారు వీరుమున్సిపల్ సాహెబు గారికి ఉచితముగా క్వినైన్ సహాయము చేయించ గలందులకు దరఖాస్తుకూడా పెట్టుకొన్నారు కార్యదర్శి మిట్టపల్లి నరసింహం గారికి తోడుగా శ్రీయుత కంచర్ల కామేశ్వరరావుగారు సంయుక్త కార్యదర్శి గానియమించబడిరి

యల్లాప్రగడ కృష్ణమూర్తి

టప్పా కష్టాలు

సంస్థాన్ గోపాలపేట ౧౫—౧౨—౪౩

ఈ గ్రామములో టప్పాఖానా గలదు. ఇందులో యించుమించు ౧౦ సంవత్సరములకు పైబడిన పెద్దమనిషి మున్షీగారు ఇచ్చటనియుక్తులయినారు వారికిచేతగాక నౌకర చేపలషికారు వెళ్ళుటవలనో, మరే కారణముననో గాని ఒకొక్కప్పుడు వీరుసరియైన సమయమున టప్పాఖానాలో యుండరు. ఈ గ్రామమునకు సాయంకాలము ౪గంటలకు టప్పావచ్చును. టప్పాకొరకై వచ్చిన ప్రతివానిని కసరుకొనుటం వీరికిఅలవాటు అయిపోయినది ఈ గ్రామములో వామాసముఅనంతస్థానిక యువకులచే గ్రంథాలయము నడుపబడుచున్నది. గ్రంథాలయ కార్యదర్శిగారు పత్రికలకై టప్పాదగ్గరకు పోగా కసరు కొనుటయో ఇప్పుడు కాదనుటయో లేపు రమ్మనుటయో ఎన్నియో మున్నులు జరుగుచున్నది ఆలస్యమగుటవలన పత్రికలు సమయానికి పోవుటయు పాఠకులు నిరుత్సాహులైపోగలరు. ప్రభుత్వాధికారులు వెంటనే శ్రద్ధవహించి టప్పాఖానా ప్రజలకష్ట స్థితికి కారణమయినది

(ఒక పౌరుడు)

---

30 సం॥ములనుంచి మంచిగుణమిచ్చిన దవి జగత్ప్రఖ్యాతి చెందిన మందు

సిద్ధ మకరధ్వజము

స్త్రీ, పురుష, అన్ని దీర్ఘమేహరోగములు పోగొట్టుటయేగాక ముసలివారికి సహితము, నీరైన వీర్యమును ఘట్టిపరచి, మూత్రములో పోవుటఆపి. అమితవీర్య వృద్ధిని కల్గించి, ప్రతినిత్యము భోగింపగల అంగపటుత్వము గలిగించి, నపుంసకత్వమును పోగొట్టుటకు గ్యారంటీగల దివ్యౌషధము 3 పూటలలో గుణమిచ్చెడి యంతనమ్మకమైనదియు, 30 సం॥ముల నుంచి జగత్ప్రఖ్యాతి పొందినమందు మరెచ్చటను దొరకదు ఈ ఋతువులో మందుసేవించినచో, నూతన యౌవనము గ్రించి, సంపూర్ణారోగ్యములో వర్ధిల్లుటకు గ్యారంటీ

40 దినములకు ౩ రకములమందు రు 40. పైకితైలంతో 4 మందులు రు. 50. వి. పి. ఖర్చులు 1 రూ జవాబుకు బిళ్ళలు పంపవలెను.

డాక్టరు. రత్నం అండ్ సన్సు,

మెడికలుహాల్, ౨౧౨౦వి. మలకపేట, హైదరాబాదు ద

దగ్గును పూరిగా నయముచేసి కొనుటకు

ట్రేడ్ మార్కు

జాండువారి

కాంఫోకోడి-వాసక

1 ఆశాతములుకౌషధములు ఉపశమనము కలుగజేయు. మందులు ౭ లవు కత్వలో సిల్లును సి రించును

2 అద్భుతమైన, మరియు దీర్ఘకాలముండి ఉన్నరొమ్మపడిశము పూర్తిగా నయముకాగలదు

3 మరియు ఎకర శ్వాసకోశముల జబ్బులకును అమోఘముగా పని చేయును. ఈరోజేకొండి

జాండుఫార్మావర్క్సు, లిమిటెడ్ బొంబాయి.

నైజాంరాష్ట్రపు ఏజంట్లు

డి. జె. పారిఖ్ అండుకో, సికిందరాబాదు

క్రిష్ణానిషాత్ హేర్ ఆయిల్

రిజిస్టరు నెం. ౨౫౪౩.

KRISNA NISHAT HAIR OIL

ఈ తైలము నుపయోగించిన మెదడునకు పుష్టి, కండ్లకు చలువ కలిగించి, నిద్రలేమి, వెంట్రుకలు రాలుట, ఇంద్రలుప్త [అనగా బట్టతల, చుండు మొదలగు దుర్లక్షణములను పోగొట్టి వెంట్రుకలు మృదువుగను గుబ్బగను, ఆకర్షణీయముగా పెరుగుటకుపకరించును] ఈ తైలము ప్రత్యేకముగా బట్టతల ఉన్నవారు కూడా వాడినపక్షమున ఒకనెలలోపల వెంట్రుకలు ఆకర్షణీయముగా వచ్చును. ఈ తైల లేపనమున వయసుమించిన వారుకూడ నవయవ్వనులవలె గనుపింతురు వెల సీసా ౧కి రు 1 8-0

క్రిష్ణా ఎంపోరియం ఈన మియాంబజారు, హైదరాబాదు-దక్కన్

నవలలు-నాటికములు-కథలు

నవల అనిన ఒకని జీవితము రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని ... మను చమత్కారముగా చూపించునది కథ అనిన ఒకని జీవితములోని రమ్యమైన ఒక ఘట్టమును చూపునది. ఇట్టివి. సరస్వతీగ్రంథమండలివారి ౨౫ నవలలు, 11 నాటకములు, 26 కథలపుస్తకములు ఇంతవరకు ప్రకటించియున్నారు. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి

కొత్తఫిలిముల రికార్డులు

వచ్చియున్నవి. తొందరగాకొనండి

నజ్మా... హాస్పతాల్ ...నౌకరీ

పర్ ఘట్... పగ్లీ .. బన్సరీ

నరస్... రాని... బదల్తీదునియా

సవేరా మరియు నగద్ నరాయణ్

చాలా మొత్తములో తెప్పించినాము.

బి. జి. చిమల్గి

చౌరాహా కింగ్ కోటి, ఆబిదురోడ్డు

శాఖ— గౌలిగూడా

స్వతశ్శక్తికర తైలమును మర్దించుటచే

నూతనజీవితము

నూతనశక్తి

హేచ్. రిజువినో

ఉపయోగించండి, ఆంధ్రమహర్షులచే ప్రసాదింపబడిన తైలస్నానబలవర్ధకౌషధము, ఇదిప్రకృతి సిద్ధమైన నూతనశక్తిని దీర్ఘాయువును పసాదించును అన్నివిధములఅనారోగ్యములు, బలహీనతలు, బాధలు, కీళ్ళవాతనొప్పులు, పక్షవాతములు, నరములవ్యాధులు, దగ్గులు మొదలగు సర్వరుగ్మతల నుపహరము చేయును నిరాశనంది మృత్యుముఖమున నున్నరోగులు గూడ ఆశ్చర్యకరముగా స్వస్థతనందిరి.

కెమిస్టులందరివద్దను,

సయ్యద్ అబ్దుల్ రజాక్ అండుకో

హైద్రాబాదు వారివద్దనుదొరకును

ఏజంట్లు కావలెను

పరిమళా కర్పూరము

శోభా అగర్ బత్తీలు

క్లిన్ సెల్ పండ్లపొడి

వివరములకు—

సి. సోమసుందరము,

186, రంగపామిగార్‌వీధి,

బెంగళూరు సిటి.

అమ్మకమునకు సిద్ధము

1944 సికింద్రాబాదు

1353-54

స్టేట్ డైరీ

సమస్త వర్తకులకు, ఆఫీసర్లకు, వకీళ్ళకు, ప్రయాణీకులకు పూర్తిగా ఉపయోగపడునది. నేటివరకున్న విషయములను చక్కగా తెలియబర్చగలదు. ప్రఖ్యాతిచెందినది పుటలు550 సైజు 6×4 యించులు అందమైన బైండు ఖరీదు

రూ. 2-0-0

శ్రీరామ బుక్కుడిపో

మార్కెటువీధి, సికింద్రాబాదు-దక్కన్

అల్ఫా

కనువ్యాధి, వీర్యనష్టమును తత్క్షణమే పోగొట్టును మరియు నిర్వీర్యులకు చైతన్యము నిచ్చును.

నిజమయినటానికు

యం. ఆర్కె అండు కంపెనీ

నాంపల్లిరోడ్ • హైదరాబాదు-దక్కన్

జిల్లాలలో ఏజంట్లు కావలెను.

అల్ఫా ఈక్రింది స్థలములలోదొరకును. — సయ్యద్ అబ్దుల్ రజాక్, కెమిస్టులు, ... అబిదురోడ్, హైదరాబాదు-దక్కన్ మరియు అప్సర్‌స్ట్రీటు సికిందరాబాదు

మొదలియార్ అండు కం అబిదు జనరల్ మర్చంటు హైదరాబాదు. ద.

ఏ. యస్ అబ్దుల్ ఖాదర్, జనరల్ మర్చంటు జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు

Khan and Sons

ఇంద్రజాల మహేంద్రజాలము ఈగ్రంథంలోయోగదృష్టి, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, గారడి, హస్తలాఘవం, పేక తమాషా, మనుష్యుని మాయంచేయుట, మామిడిచెట్టు పుట్టించుట, జీవసమాధి, శరీరంలేని తలమాట్లాడుట, గాలిలో మనుష్యునినిల్పుట, మొదలగు వినోదవిద్యలున్నవి దీనిచే పేటకుచేయగలరు వెలరూ 4. Fortune FruitSpecialTalisman Rs 10

చమత్కార గణితం [అపూర్వము] ఇందులో విచిత్ర వినోద మనోగణితములు, చిక్కుప్రశ్నలు, యుక్తి లెక్కలు, తమాషా లెక్కలు గలవు. దీనిని చదివిన తెలివిగలుగును వెల రు 1, వి, పి, గ పంపము ☞ డబ్బు ముందు పంపండి. పోస్టుఖర్చులు మేమే భరించి పంపెదము, పి, ఆర్, జనార్దనంనాయుడు, ఒంగోలు ఆనిగ్రాసేడి.

ఆయుర్వేద ఔషధములు.

చరకాశ్రమము గుంటూరు

నమ్మకమైనవి, గుణవంతములైనవి దొరుకును 22 సం॥ అనుభవము వంట ఖజ్జలీఔషధములు, భస్మములు, అసవారిష్టలు, లేహ్యములు, తైలములు, చూర్ణములు వగయిరా సరసమైన ధరలకు లభించును అనేకులు పశంసించియున్నారు.

అన్ని చోట్ల ఏజంట్లు కావలయును.

చరకాశ్రమము, 95, అగ్రహారం, గుంటూరు.

ఏజంట్లు — వరంగల్ స్వధాను మెడికల్ వర్క్సు - రామన్నపేట

కర్నూల్ నేషనల్ మెడికల్ హాల్

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదఔషధము, భిషగ్గ్రకు సీతారామసుండునాటి విరచితము, సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, కొనుగోనవలసిన వాటి ఉత్పత్తి స్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణములు, గొప్పఔషధయోగములు నవీనవైద్య మతమునను సరించి గుణములు వివరింపబడెను రు. 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపువారికి చార్జీలు మేమే భరించి పుస్తకము పంపగలము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి ఆని గ్రాసేడి

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులోనున్న ఈమాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి ఇది కేవలము వారికి సాధారణముగా పెద్దనిఘంటువుల అక్కర ఉండదు హైస్కూళ్ళలో చదువు బాలబాలికలకు, ప్రయాణీకులకు ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్టుసైజు. గ్లేజుకాగితాలు. 666 పేజీలు గిల్టుకాలికో వెల రు 1-3-0

వివరములకు —సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, ఆని గ్రాసేడి.

స్వాతంత్ర్యానికై ఆదుర్దా దాస్యబాధితులకే ఎఱుక

అమెరికనులకును, బ్రిటిషువారికిని ఏమితెలుసు

లిన్‌యుటాంగ్ అను చైనీయుని ఈక్రింది వచనములు గమనించదగియున్నవి: —

స్వాతంత్ర్యము అనుభావము ఎట్లుపుట్టినది? మానవుని హక్కులు ఎట్లుపుట్టినవి? ఆపదమునకు అంత మనోహరమైన పదముల పరివర్తనార్థమును సాధించుశక్తి ఎక్కడనుండి కలిగెను? దాస్యపీడకు ప్రతిక్రియ ఎదురుతిరుగవలసినదని పురికొల్పుటకు ఆపదము సృష్టిచేయబడినది. రాజకీయ దాస్యపీడనమున్నపుడు, స్వాతంత్ర్యము అను పదమునకు తప్పకుండ అట్లు పురికొల్పు పదముల పరివర్తనార్థ స్ఫురణము కలుగును.

పాట్రిక్ హెన్రీఅనునాతడు 'నాకు స్వాతంత్ర్యమునైన ఇవ్వండి' అని గర్జించినపుడు, అగర్జనము అమెరికాప్రజలహృదయ కుహరాంతరాళములవరకుపోయి ప్రతిధ్వనించినది. ఎందుకు? ఎందుకనగా, అమెరికాలో దాస్యపీడనముండినది. జవహర్లాల్ నెహ్రూ "నాకు స్వాతంత్ర్యమునైనా యివ్వండి లేక మరణమునైనా యివ్వండి" అని గర్జించినపుడు బెర్ట్రాండ్ రసెల్, నార్మన్ ఏంజెల్ వంటివారలకు నిర్దయకలుగును. అదెందుకనగా వారలు దాస్యపీడనము ననుభవించుటలేదు. అమెరికనులకుకూడ ఈస్వాతంత్ర్యము విదేశీయ ప్రభుత్వములతో సంబంధములయందు చూపెడి మర్యాదలకంటె తక్కువదగునంత దూరమైపోయినది. పెద్దప్రభుత్వముల పరస్పర సంబంధములయందు ఆచారములను ఉల్లంఘించుటకంటె మానము మంచిదందురు.

ఏజాతిజనులుగాని స్వాతంత్ర్యము పొందదగుదురను సిద్ధాంతమునకు అనుసరించుటలు వాషింగ్టను నగరమందు విదేశప్రభుత్వముల ప్రతినిధులకు జరిగెడివిందులలో బ్రెజిల్ రాజ్యపు ప్రతినిధియొక్క భార్యకంటె బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధిభార్యను తక్కువస్థాన మిచ్చినంత దోషముగనుండదు.

డాక్టర్ వెలింగ్టన్‌కూగారు 'బ్రిటనులోచైనా ప్రభుత్వప్రతినిధి' తాము వెళ్లిపోవుటకుముందు చైనీయ ప్రభుత్వపక్షమున ఇండియాకొఱకు జోలి పెట్టుకొనెను. అందుకు చర్చిల్ గారు అవిషయమందు జోలిపెట్టుకొనుటను చైనాప్రభుత్వము మానవలెనో, బ్రిటనుయొక్కయు చైనాయొక్కయు మైత్రికి దెబ్బ తగులగలదని చెప్పిరట.

ప్రభుత్వనియోగి సంఘాలు

ప్రారంభోత్సవము

హైదరాబాదు రాజ్యాంగ సంస్కరణము సందర్భములో ప్రభుత్వానికి వివిధశాఖలలోసలహా యిచ్చుటకు సగంపాలుపులు సగం ముసల్మానులు సగం అధికారులు సగం అనధికారులైనా ప్రభుత్వ నియుక్తులుకల సలహాసంఘాల బోర్డులను (ప్రభుత్వనియోగి సంఘాలను) ప్రభుత్వమువారేర్పాటుచేసినారు. ఒక్కొక్కసంఘానికొక్కొక్క ప్రారంభోత్సవమెందుకు అన్నిటికి ఒకేనాడు ఉత్సవము చేస్తామని ప్రకటితమైయుండెను. తదనుసారముగా డిసెంబరు ౨౦ తేదినాడు ప్రధానమంత్రి భవనమందు ప్రధానామాత్యులచేత ప్రభుత్వనియోగిసంఘాల ప్రారంభోత్సవము జరిగెను. అప్పుడు ప్రధానామాత్యులిట్లు పలికిరి.

రాజకీయ సిద్ధాంతాలు మహావేగంగా మారిపోతుండును. ఈయుద్ధముతోనే పూర్వ విశ్వాసాలు చలించిపోయినవి. ఇప్పుడు రాజ్యాంగనిర్మాణము కష్టమైపోయినది. ఇండియాకు ఇంగ్లాండుతో అంతర్వేర్పడింది. ఇంగ్లాండు రాజకీయపద్ధతి ప్రభావము మనపైబడినది. రాజ్యాంగసంస్కరణాల భాగాలు ఎప్పుడెప్పుడు పూర్తి అయినవో అప్పుడు ప్రవేశపెట్టబడినవి. గతసంవత్సరమునుసర్కారీజిల్లాసభలు ప్రవేశపెట్టబడినవి. గతసంవత్సరమే పంచాయతీ సభ లేర్పాటైనవి. మునిసిపల్ జిల్లాబోర్డుల నియమాలు ప్రకటితమైనవి. ప్రస్తుతం నిజాంగారు యుద్ధకాలమైన క్రమముగా సంస్కరణాలను ప్రవేశపెట్టవలెనని ఆజ్ఞయిచ్చిరి. తత్ఫలితముగా రక్షకసంఘము, వ్యయకర్తసంఘము ఏర్పాటు ద్వారా అందు అనధికారు లెక్కువగానున్నారు.

ప్రభుత్వనియోగిసంఘాలు చాలా అవసరం. అందు ఆర్థిక ప్రతిసంఘము ఇదివరలోనే వెలసినది. ఇప్పుడు స్థాపితమైన సంఘాలలో విద్యా ప్ర. ని. సంఘము, వ్యాపార వ్యవసాయ నియోగి సంఘము, వ్యవసాయారోగ్య ప్ర. ని సంఘము హిందూముస్లిం మతిసంఘములు. ఈసంఘాలంతా సలహాయిచ్చేసంఘాలు. వీటికేమి విలువకలదు అని శంకింపవద్దండి. ఈసంఘాలలో అధికారులు అనధికారులు ఒకరిభావాల నొకరు అర్థముచేసుకుంటారుకదా! శాసనంలో సంఘాల నిర్ణయాలకు తగినస్థానం ఇచ్చినారు. శాసన ప్రవేశకాలములో మనము నిజాంగారు ఇచ్చినఆజ్ఞ మీరు జ్ఞాపకముంచుకొనుడు. వారికి మనమందరము సమాన భక్తిపూర్వక కృతజ్ఞత అర్పించుదము. వారి దీర్ఘజీవితమున్ ప్రార్థింతము."

ప్రధానామాత్యులుగారి యుపన్యాసము ముగిసినతర్వాత సంఘాలలో నియుక్తులైన కొందరు జనాబుగారికి కృతజ్ఞోపన్యాసాలిచ్చిరి. తర్వాత వచ్చినవారందరికిని విందుజరిగెను, సభ సమాప్తమయ్యెను.

రాజకీయ సమాధానమునకు గాంధిగారి విడుదల అవసరము

సర్. శ్రీనివాసశర్మగారి వచనము

కలకత్తానగరపు 'స్టేట్స్‌మన్' అనువారిపత్రికయొక్క పేశీలంగ్ యడిటర్ అగు సర్ ఆర్ శ్రీనివాసశర్మగారు 'అబ్జర్వర్' అను బ్రిటీషుపత్రిక వారికి చెప్పిన ఈక్రిందివచనములు అపత్రికయొక్క డిసంబరు ౧౯వ తేదినాటి సంచికలో ప్రకటించబడినవి. భారతదేశమునకు సర్ జార్జిషుస్టర్ గారు సూచించిన గుప్తీపెంట్ల్యపుర్వ్యాప్తి ప్రణాళికను వారుఆక్షేపించుచు ఇట్లుచెప్పిరి. భారతదేశముకొఱకు దీర్ఘకాలపు అంచనాలతో ఒల్లవి పణాళికగాని, కనీసము ఆయిదేండ్లలో ప్రపంచమేమగునో ఎవరుగాని అభ్యునిగొప్పరాజ్యముల నాయకులుకూడ చెప్పలేని ఈసమయమున ఇండియాకుదీర్ఘకాలపు అంచనాలతో ఏర్పిప్రణాళికనుగానిచేయుట అవివేకము, ఉపద్రవకరముఅగును." గాంధిగారినివారి సహచరులను వదలిపెట్టినచో, దానివల్ల బ్రిటిషు ప్రభుత్వమునకును, భారతీయ నాయకులకును న్యాయ్యమైనసమాధానము కుదురుటకు అవకాశమేర్పడునని శ్రీనివాసశర్మగారు చెప్పిరి.

హో నీ మా నీ న్

హోమ్యోపతిక్

దవాఖానా

సాగర్ టాకీసు ఎదురుగా

హైదరాబాదు-దక్కన్

నమ్మకమైనమందులు!! స్వల్పధరలు!!

మావద్ద అన్ని హోమియోపతి మరియు బయోకెమిక్ ఔషధములు అన్ని పొటెన్సీలలో ద్రావకములుగా గానిపొడిరూపకముగాగాని అమ్మకమునకు సిద్ధముగా యుండును.

మరియు

కుటుంబ ఔషధముల పెట్టెలు చిన్నతో ఉపపెట్టెలు, జేబుపెట్టెలు హోమియో మరియు బయోకెమిక్ పుస్తకములు తెలుగులో మావద్ద దొరకును

Khan and Sons

స్త్రీల ఆరోగ్య సౌఖ్య ప్రదాయిని

"స్త్రీలకుసుమలు, మట్టునొప్పి బలహీనత, గర్భాశయవ్యాధులకు"

కుమారి

గర్భవిలాసిని

పిల్లలను కట్టిపరచి నారూపొప్పిని వృద్ధిచేసి ఎల్లరకమ బలహీనముల తొలగించు పరమఔషధమువెల రు 1.

మదనమంజరీ ఫార్మసీ

134, చైనాబజారురోడ్డు, మదరాసు.

కర్నూలు:—కే.ఎస్. గోపి & సన్సు

ఖమ్మంమెట్టు:—వి.రామకృష్ణయ్య & సన్సు

మహబూబునగరు:—ఎ.ముత్యాలు & సన్సు

పురానాపూల్ రఘుచౌదాదాసు & సన్సు

-రీకాయనం, హైదరాబాదు మరియు జనరల్ బజారు, సికింద్రాబాదు.

విత్తనములు

చలికాలపు [20] విధములైన కూరగాయల విత్తనములు రు. 4. లు

12 విధములైన పుష్పవిత్తనము లు రు.1-8-0

ది పూనా సీడ్ ఏజన్సి

233, రాజ్‌కోట్, సుల్తానుబజార్,

హైదరాబాదు, దక్కన్.

వైస్రాయి వేవెల్ గారి ఉపన్యాసముచే ఆశాభంగము

వైస్రాయి వేవెల్ గారి మొట్టమొదటిబహిరంగోపన్యాసము క్రొత్తఢిల్లీలో ఎక్కువగానుండు ఆశాపూరితులకు, అనగా క్రొత్త వైస్రాయిగారు ఏదేవో గొప్ప వరప్రసాదములను చేసెదరని ఆశలనుపెట్టుకొనినవారలకు ఆశాభంగము కలిగినది. వైస్రాయిగారు రాజకీయప్రతిష్టంభనమునుగురించి ఏమీచెప్పకుండ దాటుకొనినారనియు, అసలుపనుస్వరు లేకల్ గారు ప్రక్కకుతోసింది మాట్లాడుచున్నారనియు రాజకీయములలో తిరుగువారలు వ్యాఖ్యానములు చేసినారని ప్రీప్రెస్ జర్నల్ పత్రికాని క్రొత్తఢిల్లీవిలేఖరి డిసంబరు ౨౧వ తేదిన తెలియపరచినాడు:

సత్ శ్రీమతికస్తూరిబాయి గారికి గుండెవేదన

"గాంధిగారి సతికి మళ్ళీ గుండెవేదన కలిగినది. అది దాటిపోయి కొంచెము తేలికయైనను, ఆమె వయస్సును, ఆమె దౌర్బల్యమును బట్టిచూచినచో, ఆమెస్థితి ఆందోళనకరముగా ఉండనే గలదు" అని డిసంబరు ౨౦వ తేదిన బొంబాయిప్రభుత్వమువారిప్రకటనలో నున్నది.

డిసంబరు ౨౦వ తేదిన దేవదాసు గాంధిగారును వారి సతియు పిల్లలును ఒకగంటసేపు కస్తూరిబాయిగారిచెంత నుండిపోయిరి.

ఏడవ వారము

అందమయిన రంగుల రీలుకూడ చూపబడుచున్నది:

ఫేమస్ ఫిలిమ్సు అండ్ సార్ కంబైన్సు చిత్రం



తారాగణము

- జి. వి. రావు
- శాంతకుమారి
- భానుమతి
- అద్దంకి
- హైమావతి
- జయగౌరి
- సూర్యకుమారి నారదుడు

డైరెక్టరు:— హెచ్. వి. బాబు

మ్యాటినీషో పగలు -30 నుండి చూపబడును.

మొదటిఆట సా. 6-30

రెండవఆట రా. 10 గం

రేట్లు — 0-6-0, 0-10-0, 1-0-0, 2-0-0, 3-0-0

రాజేశ్వరటాకీస్

మార్కెట్టుస్ట్రీటు

సికిందరాబాదు


నోటు — 63వ సంచికలో 10వ వారముఅని పొరపాటుపడినది. దానిని పాఠకులు 7వ వారముగా గమనింతురుగాక.

20 డిశంబరు 194: సోమవారము నుండి

జమినీ పిక్చర్సు వారి

సాంఘిక చిత్రము

జీవన్ముక్తి



జీవుడనే పంచమునిభక్తి — దేవుడు అతని యింటికి రోజూవస్తాడు — రాజగురువుకు ఆతనిమీద ఆసూయ — అధికార గర్వంతో రాజగురువు జీవుణ్ణి అనేక విధాల బాధిస్తాడు — కాని భగవద్భక్తుల కివి ఏమిలెక్క! తుదకు రాజగురువు పశ్చాత్తాప పడ్తాడు.

నటీనటులు: — సి. సూరిబాయి మాస్టరు విశ్వం, బలిజేపల్లి లక్ష్మీకాంతకవి, బెజవాడ రాజారత్నం, కమలకుమారి, శాంత, లక్ష్మిదేవి మొదలగువారు.

ప్రతిరోజు రెండాటలు

సాయంగం. 6—30 రాత్రి గం. 10 లు

పురుషుల రేట్లు— రు 1 0-0, 0-8-0, 0-5-0 0-3-0

స్త్రీల రేట్లు— రు 0-8-0, 0 5-0, 0-3 0

రానున్న చిత్రాలు: వరవిక్రయం, భోజకాళిదాస్

ఆర్గోస్ టాకీస్

హిమాయత్ నగర్ రోడు.

నారాయణగూడ డిపో వెనుక

హైదరాబాదు-దక్కన్.

ఇక్ ఫాక్ టోక్

అనేకులైన మా వర్తక మిత్రులకును సోదర ప్రజలకును తెలియజేయుట ఏమనగా:—

మేము యింతవరకు మా సుప్రసిద్ధమైన "ఇక్‌ఫాక్‌టోక్" కు చుట్టుచువచ్చిన నీలిరంగు కాగితము దొరకనందున ఆకాగితము ఆపివేసితిమి. కావున దానికి బదులుగా యికముందు గోధుమరంగు కాగితములో మా "ఇక్‌ఫాక్‌టోక్" ప్యాకింగ్ చేయబడును. ఈ క్రొత్తప్యాకింగును దయచేసి మీరు సంశేహింపక గ్రహింపగలరు. వస్తువుయొక్క అమోఘ గుణఫలము గ్యారంటీ చేయుచున్నాము.

హైదరాబాదు

కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్

వర్క్సు లిమిటెడ్

హైదరాబాదు - దక్కన్.

Khan and Sons

చందా వివరాలు

సంవత్సరము చందా 6 రూపాయలు

ఆరు నెలలకు „ 3-౧౦-౦ „

బ్రిటిషిండియాలో సంవత్సరానికి

విడి ప్రతి ౦-౧-౬

పాత ప్రతికి వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

Vol. 18 — No 63

Published on every Monday and Thursday · Hyderabad · Dn

The only Popular Paper that reaches the masses in the Dominionns

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

27 — 12 — 1943

టిక్కెట్లు సరిగా ఉంచనం దుకు దుకాణదార్లకు శిక్ష

అక్కులకర్ డిసెంబరు ౨౨

[illegible]

ఒక్క గ్రామంలో 300 మంది మరణములు

బెంగాలులో క్షామబాధస్థితి

పాట్నా (బెంగాలు) డిసెంబరు ౨౨

[illegible]

యావదాంధ్రము ఒకటి కాగలదు

[illegible]

నిజాం రాష్ట్రమునకు బియ్యం, గోధుమలు, బెల్లం దిగుమతులు

నిజాం ప్రభుత్వ ప్రకటన

[illegible]

నిజాంరాష్ట్ర ఆంధ్రసారస్వత పరిషత్తు

[illegible]

తిండిదొరకనందున వ్యభిచారవృత్తి ప్రారంభము

కలకత్తా డిసెంబరు ౧౮

బెంగాలు రాష్ట్రమందు గ్రామములో [illegible]

లండనులో ఎలుకలపై యుద్ధము

లండను, డిసెంబరు ౨౧

[illegible]

వివేకవర్ధని ఉన్నతపాఠశాల

హైదరాబాదు — దక్కన్

[illegible]

కాచిగూడ ఆర్యసమాజము

హైదరాబాదు దక్కన్

[illegible]

బొజ్జం అడివిరావు

మంత్రి

ముల్కీ ప్రదర్శనములో బహుమతి

[illegible]

కాంగ్రెసు సభ్యుని ఆస్తివేలం కొనేవారు లేరు

నాసిక్, డిసెంబరు ౨౨

[illegible]

లంచానికై ఐ.సి.యస్. అధికారి అరెస్టు

కలకత్తా డిసెంబరు ౨౧

[illegible]

[౨ వ పేజీ తరువాయి]

[illegible]

ధరలనిర్ణయము

రఫదుశాఖ యొక్క సదరునాజిం మరియు కార్యదర్శిగారి ప్రకటన

[illegible]

హెూమ్ సెక్రటరీ పోలీసుశాఖ ప్రకటన

[illegible]

రామాయణ విశేషములు.

కర్త: సురవరము ప్రతాపరెడ్డిగారు

[illegible]

గోలకొండ పత్రికాలయము

---

౨౫ డిశంబరు ౧౯౪౩ శనివారము నుండి

సెలెక్టు పిక్చర్స్ వారి

పరిపూర్ణ తెలుగుటాకీ

పరమ పావనుడగు శ్రీరామచంద్రుని పవిత్రగాథ.

శ్రీ రామ—

పాదుకాపట్టాభిషేకము

జనకుని యింటిలోని శివధనస్సుతో కథ ప్రారంభమై అహల్యా శాపవిమోచనము, శివధనుర్భంగము, సీతాకల్యాణము, శ్రీరామ వనవాసము, దశరథ మరణము, భరతు డడవికేగి రాముని కలిసి రామపాదుకలు దెచ్చుట, పాదుకాపట్టాభిషేకము—

నటీనటులు — నెల్లూరి నగరాజరావు, యడవల్లి సూర్య నారాయణరావు గారు, సురభి కమలాబాయి, కృష్ణాబాయి, సురభి వెంకూబాయి।

ప్రతిదినము ఒకఆట సాయం 4—30 గంటలకు

రాయల్ సినిమా

సుల్తాన్ బజారు, హైదరాబాదు

---

9 డిశంబర్ 1943 నుండి ప్రారంభము

మినర్వావారి అత్యద్భుత

చారిత్రిక చిత్రము

పృథ్వీవల్లభ్

ప్రఖ్యాత దర్శకుడు

నటకుడు అయిన

సొహరాబ్ మోడి

దర్శకత్వమున

నటీ నటకులు —

సొహరాబ్ మోడి — దుర్గాఖోటె — మీనా

సాదిఖ్ అలీ — అమీర్ బాయి —

మొదలగువారు —

నిషాత్ సినిమా

హైదరాబాదు

ది రాయల్ హొటల్

ఫోన్ నం. 3462

హైదరాబాదు దక్కన్

Khan and Sons

Printed and Published by G. Ramachandra Reddy at the Golkonda Power Press, Hyderabad Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.